
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల
జిల్లా వార్తలు

5★★

శనివారం 11 జనవరి 2025

సీఎం సదస్సుకు హాజరైన కలెక్టర్



జగిత్యాల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం హైద్రాబాద్‌లో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల అగ్రికల్చర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా మేదరి సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర కాలమానిని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీజుర్రీగల శ్రీనివాస్ చేతుల మీదుగా పట్టణంలోని నల్లపోచమ్మ దేవాలయ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు ఇందూరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి షేర్ల రాజేశం, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మదిర రవీందర్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు బంద్



జగిత్యాలలోని ఓ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ఆరోగ్య శ్రీ కేంద్రం కౌంటర్



జిల్లాలోని మల్లాపూర్ మండలానికి చెందిన దామెర లక్ష్మి అనే వృద్దురాలికి కొన్నిరోజుల క్రితం చేతికి గాయమైంది. చికిత్సతో తగ్గిపోతుందని భావించి వైద్యుల సలహా మేరకు మందులు వాడింది. అయితే చేతినొప్పి తగ్గక పోవడంతో శస్త్రచికిత్స చేసుకోవడానికి జగిత్యాలలోని ఓ ఆసుపత్రికి వచ్చింది. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని తర్వాత రావాలని ఆసుపత్రి నిర్వాహకులు సూచించడంతో నిరుత్సాహానికి గురై వెనుదిరిగింది.

- నిలిపివేసిన ప్రైవేట్ ఆసుపత్రులు
- ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడమే కారణం
- ఏడాదిగా నిలిచిన బకాయిల చెల్లింపు
- జిల్లాలో 29 నెట్‌వర్క్ ఆసుపత్రులు

జగిత్యాల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయి. కోట్లాది రూపాయాల ఆరోగ్య శ్రీ బిల్లులను ప్రభుత్వం పెండింగ్ పెట్టడంతో సేవలను ఆపి వేసేందుకు తెలంగాణ రాష్ట్ర నెట్‌వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. దీంతో వైద్యులు శుక్రవారం నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేశారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, దర్మపురి పట్టణాల్లో పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందించే అవకాశం ప్రభుత్వం కల్పించింది. అయితే కోట్లాది రూపాయాల బిల్లులు ఆసుపత్రులకు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నా మని, తమకు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి సుమారు కోటి రూపాయ లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. మిగిలిన ఆసుపత్రులకు కూడా కోట్ల రూపాయాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశారు.



జిల్లాలోని బీమారం మండలానికి చెందిన సతీష్ అనే యువకుడు చేతి ఎముక విరగడంతో చికిత్స కోసం జగిత్యాలలోని ఓ ఆసుపత్రికి వచ్చాడు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లింపు డిమాండ్ చేస్తూ ఆసుపత్రి నిర్వాహకులు సమ్మె చేస్తుండడంతో సేవలు నిలిచిపోయాయని తెలుసుకున్నాడు. వైద్య అవసరమైనందున చేసేది లేక నగదు చెల్లించి చికిత్స చేయించుకున్నాడు. ఇలా జిల్లాలో పలు ప్రాంతాల్లో గల ఆసుపత్రుల్లో సమ్మె కారణంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడంతో రోగులు అవస్థల పాలయ్యారు.

జిల్లాలో ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులివే..

జిల్లా వ్యాప్తంగా 29 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులున్నాయి. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రులు మినహా ఏడు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని గీతా ఆర్థోపెడిక్ అండ్ మెటర్నిటీ నర్సింగ్‌హోమ్, అమృత త్రినేత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, పావని కంటి ఆసుపత్రి, ఓం సాయిరాం హాస్పిటల్, మెట్‌పల్లిలోని తిరుమల నర్సింగ్ హోమ్, సాయి సంజీవని హాస్పిటల్, కోరుట్ల పట్టణంలోని శివసాయి హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారు. సమ్మె కారణంగా సంబంధిత ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేశారు.

ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా...

ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్), జర్నలిస్టు హెల్త్‌స్కీమ్ (జేహెచ్ఎస్), ఆరోగ్యశ్రీ బకాయిల చెల్లింపు జరగకపోవడంతో ఆసుపత్రుల నిర్వాహకులు నిరసనకు దిగారు. తెలంగాణ ఆరోగ్యశ్రీ

మిగతా 8లో

మెరుగుపడిన అటవీ సంరక్షణ

జిల్లా అటవీ శాఖ అధికారి రవిప్రసాద్



జగిత్యాల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గతంతో పోలిస్తే అటవీ సంరక్షణ మెరుగుపడింది. అటవీ భూములపై, అడవులపై నిఘా ఏర్పాటు చేయడంతో చాలావరకు కలప దొంగతనం, వన్యప్రాణుల వేట తగ్గిపోయిందని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి రవిప్రసాద్ 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : జిల్లాలో అటవీ సంరక్షణపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జిల్లా అటవీ అధికారి : జిల్లా అటవీ విస్తీర్ణం లక్షా 25 ఎకరాల్లో ఉంది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఎక్కువ టేకు కర్ర విస్తరించి ఉంది. అటవీ సంరక్షణకకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాము. జిల్లాలో జగిత్యాల, కొడిమ్యాల, రాయికల్, ధర్మపురి, మెట్‌పల్లి రేంజ్‌లు ఉన్నాయి. అటవీ విస్తరణపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని రేంజ్‌ల పరిధి కుదించడంతో పాటు 500 నుంచి 800 ఎకరాలకు ఒక్కో బీట్ ఏర్పాటు చేశారు. దీంతో గతంతో పోలిస్తే అటవీ సంరక్షణ సులువుగా ఉంది.

ఆంధ్రజ్యోతి : సిబ్బంది పరిపడా ఉన్నారా?

జిల్లా అటవీ అధికారి : జిల్లాలో 50 శాతం బీట్ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. అయితే ప్రభుత్వం త్వరలో నియామకాలు చేస్తుందని ఆశిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఉద్యోగులు సరిగా సమయపాలన పాటించడంలేదనే ఆరోపణలు ఉన్నాయి కదా?

జిల్లా అటవీ అధికారి : పరిపాలనాపరంగా ఉద్యోగులు సమయపాలన పాటించని విషయం నాదృష్టికి వచ్చింది. ఇప్పటికే ఒకటి, రెండుసార్లు హెచ్చరించాం. త్వరలో కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేస్తాం.

ఆంధ్రజ్యోతి : అటవీ సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎలా ఉంది?

జిల్లా అటవీ అధికారి : అటవీ సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. అడవి చుట్టూ కందకాలు తవ్వినప్పటికీ పశువులు వెళ్లడానికి వీలు లేకుండా మాత్రమే ఉంటుంది. అడవిలో మంటలు రేగినా, చెట్లు నరికినా, వన్యప్రాణులను ఎవరైనా వేటాడినా బీట్ అధికారుల నుంచి జిల్లా అధికారి వరకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే వెంటనే స్పందిస్తాం. అడవి సంరక్షణలో ప్రజలు భాగస్వామ్యం ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.



కొండగట్టులో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



ధర్మపురిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ప్రభుత్వ విప్, కలెక్టర్ దంపతులు



కోరుట్ల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు



ధర్మపురిలో స్వామివారిని దర్శించుకుంటున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎస్పీ

వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయాల దగ్గరకు బారులు తీరారు. ఉత్తర ద్వారం గుండా ఆలయంలోకి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేసి, తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు.

జగిత్యాల అగ్రికల్చర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అష్టలక్ష్మీదేవాలయంతో పాటు, స్థానిక టవర్‌సర్కిల్ మార్కెట్‌లో గల శ్రీనివాస భవానీ శంక ర ఆంజనేయ ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్‌చైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు బొడ్ల ర్యాజు, కూతరు రాజేష్, భక్తులు దర్శించుకున్నారు.

జగిత్యాలరూరల్: మండలంలోని అంబారిపేట వేం కటేశ్వర ఆలయంలో స్వామివారిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌ప ర్సన్ జ్యోతి, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, మాజీ జడ్పీటీసీ జితేందర్‌రావు, అర్బన్ తహ సీల్దార్ రాంమోహన్ స్వామివారిని దర్శించుకున్నారు.

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామంలో లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.

బీర్‌పూర్: బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆల యం లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మల్యాల: మండలంలోని లంబాడిపల్లిలోని వేంక టేశ్వరస్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లో గల ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి, మండలంలోని నల్లగొండ శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వార స్వామి వారిని దర్శించుకున్నారు.

కోరుట్ల: పట్టణంలోని వేణుగోపాలస్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. అదేవిధంగా అష్టలక్ష్మి, వెంకటాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెగడపల్లి: మండల కేంద్రంలోని స్వ యంభూ రాజరాజేశ్వరస్వామి ఆలయం, మద్దులపల్లి వేంకటేశ్వ రస్వామి ఆల యం, నంచర్ల, నామాపూర్ గ్రామాల్లోని సీతారామచంద్ర స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.

గొల్లపల్లి: మండల కేంద్రంతో పాటు శ్రీరాముల పల్లె, చిల్వాకోడూర్, రాఘవ పట్నం, చెందోళి, తిర్మలాపూర్ (పీడీ), రాపల్లె, మల్లన్న పేట తదితర ఆల యాల్లో ముక్కోటి ఏకాదశిని నిర్వహించారు.

మెట్‌పల్లిటౌన్: వేంకటేశ్వరస్వామి ఆలయం, లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో, త్రిశక్తి అమ్మవారి ఆలయం, కృష్ణ మందిరం, రామాలయం, చెన్నకేశవ నాథస్వామి ఆలయంలో భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తి, ఇబ్ర హీంపట్నం, గోధుర్, వర్షకొండ, కోమటికొండపూర్, తిమ్మాపూర్, యమాపూర్, ఎర్దండి, డబ్బ గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహించారు.

మల్లాపూర్: మండలంలోని వాల్గొండ గ్రామంలో నది తీరాన గల త్రికుటాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం ప్రతి ఏటా సూర్య కిరణాలు గర్భగుడిలో గల శివ లింగాన్ని తాకుతాయి. వాతావ రణ పరిస్థితులతో శుక్రవారం అపురూప దృశ్యాన్ని భక్తులు అంతంత మాత్రమే దర్శించుకున్నారు.

కథలాపూర్: మండలంలోని దుంపెట లక్ష్మీనరసింహస్వామి, తాండ్ర్యాల వేంకటేశ్వరస్వామి ఆలయా ల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయాత్పూర్వమే భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. వందలాది భక్తులు స్వామివా రిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం పుర వీధుల వెంట పల్లకిలో ఊరేగించారు. కథలాపూర్, గంబీర్‌పూర్, అంబారిపేట గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



కొడిమ్యాల : నర్సింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



అంబారిపేట శ్రీవెంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



ఇటిక్యాలలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



మల్లాపూర్‌లోని వెంకటేశ్వరాలయంలో



వేంపేటలో స్వామి వారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



తాండ్ర్యాలలో స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు



మెట్‌పల్లి : ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ముక్కోటి శోభ


కొండగట్టులో ఉత్సవమూర్తులు

- వైభవంగా వైకుంఠ ఏకాదశి
- ఉత్తర ద్వారం గుండా స్వామి వారలను దర్శించుకున్న భక్తులు

ధర్మపురి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి, వేములవాడ, కొండగట్టు ఆలయాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారలను ఉత్తరద్వారం గుండా దర్శించుకున్నారు.

● ధర్మపురి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు ఉత్తర ద్వారం తెరిచారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు, ఎస్పీ అశోక్‌కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులు పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ వారందరికీ స్వామివారి శేషవస్త్రం కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పోలీసు డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

వేములవాడలో..

వేములవాడ కల్చరల్ : ముక్కోటి ఏకాదశి వేడుకలు వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించారు. ఈవో వినోద్‌రెడ్డి నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం పార్వతిసమేత రాజరాజేశ్వరస్వామి, లక్ష్మీఅనంతపద్మనాభస్వామి వారలను పల్లకి సేవపై ఉత్తర ద్వారా ప్రవేశం చేపట్టారు.

కొండగట్టులో..

మల్యాల : కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేకువ జామున వైభవంగా పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం చేశారు. దేవస్థానం తరపున పట్టువస్త్రాలను బహూకరించారు. ప్రత్యేకించి అలంకరించిన శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఆలయ ఉత్తర ద్వారం వద్ద ప్రతిష్ఠించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉత్తరద్వారం గుండా ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి నీరజ ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్య వేక్షకులు పాల్గొన్నారు.


ధర్మపురి లక్ష్మీనరసింహ ఆలయంలో స్వామివారి ఊరేగింపు


ధర్మపురిలో భక్తుల క్యూ


కొండగట్టులో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


వేములవాడలో పల్లకి సేవపై ఆలయంలోకి ప్రవేశిస్తున్న స్వామివారలు


రాజన్న ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

శంకరపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామ శివారులో శుక్రవారం కారు బైక్‌ను ఢీ కొట్టిన ప్రమాదం లో ఓ మహిళకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన సుజాత అనే మహిళ జమ్మికుంటలో ఉద్యోగం ముగించుకొని ఓ వ్యక్తితో స్వగ్రామానికి వెళ్తున్నది. ఈ క్రమంలో ఆముదాపల్లి గ్రామ శివారులో కారు బైక్‌ను ఢీ కొట్టడంతో వెనుక కూర్చున్న సుజాత కింద పడడంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు సుజాతను కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

గన్నేరువరం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గంజాయిని తరలిస్తున్న ముగ్గురు యువకులను శుక్రవారం గన్నేరువరం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై తాండ్ర నరేష్ తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామశివారులో శుక్రవారం వాహనాల తనిఖీని నిర్వహించారు. రెండు బైకులపై ముగ్గురు యువకులు గునుకుల కొండాపూర్ వైపు వెళుతుండగా అనుమానించిన పోలీసులు తనిఖీ చేయగా వంద గ్రాముల గంజాయి లభించింది. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేముల వివేక్, చిగురుమామిడి మండలం ముదిమా ణిక్యం గ్రామానికి చెందిన నిమ్మకంటి శివ, గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన కాట గణేశ్ అనే వ్యక్తుల నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు రెండు బైకులు, మూడు ఫోన్‌లను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తాండ్ర నరేష్ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు ఐదు వేల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు.


గంజాయితో పట్టుబడ్డ యువకులు

ప్రయాణికులపైకి దూసుకువెళ్లిన లారీ

- ఒకరి మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

సుల్తానాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపైకి ఓ లారీ దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతిచెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకలువల ఎస్సీ కాలనీకి చెందిన కలువల శంకరమ్మ(45), నారాయణపూర్ గ్రామానికి చెందిన వేల్పుల సూరమ్మ బస్సు కోసం ఎదురుచూస్తుండగా, కరీంనగర్ వైపు నుంచి పెద్దపల్లి వైపు ఎరువుల లోడ్‌తో వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో ప్రయాణికుల పైకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కలువల శంకరమ్మ మృతిచెందగా, వేల్పుల సూరమ్మతో పాటు పెరుకపల్లికి చెందిన ద్విచక్ర వాహనదారుడు శ్రీనివాస్‌లు గాయపడ్డారు. వారిని సుల్తానాబాద్ ప్రభుత్వ అస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం కరీంనగర్ తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి ప్రమాదాన్ని పరిశీలించారు.

పోచమ్మ మైదానంలోని నిర్మాణాల తొలగింపు

కోల్‌సిటీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని పోచమ్మ మైదానంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ముందున్న నిర్మాణాల ను శుక్రవారం సాయంత్రం నగరపాలక సంస్థ తొలగించింది. సుమారు రూ.8కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ వినియోగం లోకి రాక మూలనపడి ఉంది. కాంప్లెక్స్ నిర్మాణానికి గతంలో పోచమ్మ మైదానంలో ఉన్న మున్సిపల్ మార్కెట్, సింగరేణి బ్యారెక్స్, ఐఎన్‌టీయూసీ కార్యాలయం తదితర షాపులను అప్పటి పాలకవర్గం తొలగించింది. తరువాత సింగరేణి ఆ స్థలాన్ని అధికారికంగా మున్సిపల్‌కు అప్పగించడంతో డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఆ స్థలం చుట్టూ మున్సిపల్ ఫెన్సింగ్ కూడా వేసింది. తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పట్టాదారులుగా చెప్పుకుంటున్న వారు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేయడం, అప్పటి కమిషనర్ డీటీసీపీ అనుమతులు ఉన్న స్థలానికి ఎల్ఆర్ఎస్‌లు, ప్రహరీ నిర్మాణ అనుమతులు ఇవ్వడం వివాదం రేపింది. కొందరు ఆ స్థలంలో భవనాలు నిర్మించారు. దీనిపై సింగరేణి ఎవిక్షన్ జరిపి షాపులను సీజ్ చేసింది. హైకోర్టులో సింగరేణి కేసు వేసింది. సింగరేణి ప్రభుత్వానికి అప్పగించిన ఈ స్థలంపై వివాదం కొనసాగుతూనే ఉన్నది. శుక్రవారం పోచమ్మ మైదానంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ముందున్న నిర్మాణాలను కార్పొరేషన్ కూల్చివేసింది.


నిర్మాణాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

బాలిక కిడ్నాప్ కథ సుఖాంతం

- బాలల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో అమ్మమ్మకు అప్పగింత
- ముగ్గురి నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న సన్నిధిలో గత నెల 23న కిడ్నాప్‌నకు గురైన నాలుగేళ్ల బాలిక కథ సుఖాంతమైంది. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు బాలికను బాలల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆమె అమ్మమ్మకు అప్పగించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చింతలపల్లికి చెందిన సింగారపు లాస్య మతిస్థిమితం కోల్పోయి భర్త మధుతో దూరంగా ఉంటోంది. లాస్య తన కూతురు సింగారపు అద్విత (4)తో కలిసి రాజన్న దర్శనానికి వచ్చింది. మహబూబాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు మహిళలు కూడా అదే సమయంలో రాజన్న దర్శనానికి వచ్చారు. లాస్యతో చనువుగా ఉండి అందరూ కలిసి రాజన్న సన్నిధిలో నిద్రచేసి మొక్కులు తీర్చుకున్నారు. లాస్యకు మతిస్థిమితం సరిగా లేక బాలికను పట్టించుకోవడం లేదని గ్రహించిన వారు ఆ బాలికను దగ్గరికి తీసుకొని డిసెంబరు 23న ఎత్తుకెళ్లారు. బాలిక మేనమామ లాస్యను వెతుక్కుంటూ వేములవాడ వచ్చి ఆమెతో పాటు అద్విత లేక పోవడం గుర్తించాడు. తన కోడలు కనిపించడంలేదని డిసెంబరు 30న పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. బాలిక తల్లి మతి స్థిమితం కోల్పోవడంతో, పోలీసులకు అవసరమైన సమాచారం అందించలేక పోయింది. బాలిక ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. వేములవాడతో పాటు వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా బస్టాండ్‌లలో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. నిందితులు మహబూబాబాద్ జిల్లాలోని ఒక గ్రామంలో ఉన్న ట్లు తెలుసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మిలట్రీ కాలనీకి చెందిన శ్రీరామోజీ వెంకటనర్సమ్మ (50), గంభీరపు అంజవ్వ (40), అదే జిల్లాలోని మల్యాల గ్రామానికి చెందిన కునపురి ఉప్పలమ్మ(55) బాలికను అపహరించిన ట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. లాస్య పరిస్థితి బాగా లేకపోవడంతో బాలిక అద్వితను జిల్లా కేంద్రంలోని బాలల సంరక్షణ సమితి చైర్మన్ కంటం అంజయ్యకు అప్పగించారు. ఈ మేరకు అనంతరం బాలిక అమ్మమ్మకు అధికారులు అప్పగించారు. కేసును ఛేదించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సదన్‌కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేశ్, జునైద్, కానిస్టేబుళ్లు తిరుపతి, రాజేశ్, అక్తర్, శ్రీనివాస్, మహిపాల్, ఇమ్రాన్, గోపాల్, బాబాయ్‌లను ఎస్పీ అభినందించారు.


మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

పెద్దపల్లి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రంగాపూర్ శివారు లో శుక్రవారం మంథని వైపు వెళ్తున్న బొలెరో వాహనాన్ని ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంథని ప్రాంతం నుంచి పెద్దపల్లికి మంగపేటకు చెందిన రాజ్ కుమార్(20), అప్పన్నపేటకు చెందిన అభి లాష్(18) ఇద్దరు ద్విచక్రవాహనంపై పెద్దపల్లికి వస్తున్న తరుణంలో మంథని వైపు వెళ్తున్న బొలెరో వాహనానికి ఢీకొనడంతో రాజ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు అభిలాష్‌కు పెద్దపల్లి ఆసుపత్రికి తరలించేలోపే మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. సంఘటనపై ఫిర్యాదు రాలేదని బసంత్‌నగర్ ఎస్ ఆర్.స్వామి తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

వీణవంక, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): చల్లూరు గ్రామ శివారులోని సబ్ స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం దాడి చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఏడుగురిను అదుపులోకి తీసుకున్నామని, రూ. 15,600 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పేకాట ఆడితే చర్యలు ఉంటాయని తెలిపారు.

కోల్ ట్రాన్స్‌పోర్ట్‌లో గోల్‌మాల్


రాఘవాపూర్ రైల్వే సైడింగ్‌లో ఉన్న బొగ్గు కుప్పలు

రూ.10కోట్ల అవినీతికి తెరలేపిన కాంట్రాక్టర్

గోదావరిఖని, జనవరి 10 (ఆంధ్ర జ్యోతి): సింగరేణి నుంచి ఎన్టీపీసీకి బొగ్గు రవాణా చేసే ఓ కాంట్రాక్టర్ బొగ్గును కల్తీ చేసి రూ.10కోట్ల మేర అక్రమానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఎన్టీపీసీకి పెద్ద నిఘా నేత్రాలు, పకడ్బందీ క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థలున్నా అన్నింటి కళ్లుగప్పి కేవలం రెండు మాసాల్లోనే రూ.10 కోట్లు దిగమింగాలని చూసిన కాంట్రాక్టర్ అవినీతిని ఎన్టీపీసీ పసి గట్టింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఎన్టీపీసీ కర్ణాటకలోని కుడిగి విద్యుత్ సంస్థ అవసరాల కోసం సింగరేణి నుంచి నాలుగు మాసాల క్రితం బొగ్గు కొనుగోలు చేసింది. సింగరేణి ఈ బొగ్గును జీడీకే 5ఓసీపీ, జీడీకే 11ఇంక్లైన్ నుంచి సరఫరాకు కేటాయించింది. సింగరేణి నుంచి జీ10, జీ11 గ్రేడ్ బొగ్గును కుడిగి ప్రాజెక్టుకు ఎన్టీపీసీ తీసుకెళ్లాల్సి ఉంది. ఈ బొగ్గు రవాణా కోసం ఎన్టీపీసీ నాలుగు మాసాల క్రితం ట్రాన్స్ పోర్టు టెండర్ పిలిచింది. మహారాష్ట్రకు చెందిన ఒక కోల్ ట్రాన్స్‌పోర్టర్ ఈ టెండర్ దక్కించుకున్నాడు. 4లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయాల్సి ఉంది. బొగ్గు కేటాయించిన గనుల నుంచి రామగుండం సమీపంలోని రాఘవాపూర్ రైల్వే సైడింగ్ వరకు లారీల ద్వారా అక్కడి నుంచి రైలు మార్గం ద్వారా కుడిగికి కాంట్రాక్టర్ బొగ్గు

- రవాణా నిలిపివేసిన ఎన్టీపీసీ

పంపించాడు. లారీల ద్వారా రాఘవాపూర్ రైల్వే సైడింగ్ సమీపంలో బొగ్గును పోగు చేసుకుని అక్కడి నుంచి ట్రైన్‌లో పంపిస్తారు. ఇక్కడే కాంట్రాక్టర్ తన అవినీతికి తెరలేపాడు. సింగరేణి నుంచి వెళ్లిన జీ10, జీ11 బొగ్గులో కోల్ యాష్, కోల్ బఠాని కలిపి ఎన్టీపీసీకి బొగ్గు రవాణా చేశాడు. ఇప్పటి వరకు 2లక్షల టన్నుల బొగ్గు సదరు కాంట్రాక్టర్ కర్ణాటక ఎన్టీపీసీ ప్లాంట్‌కు పంపించాడు. కుడిగి ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో ఏర్పడిన మార్పులను పరిశీలించిన ఎన్టీపీసీ క్వాలిటీ అధికారులు బొగ్గు కల్తీని గుర్తించారు. ఈ కాంట్రాక్టర్ ద్వారా సరఫరా అయ్యే బొగ్గును నెల రోజుల క్రితం నిలిపివేశారు. దీంతో ఈ బాగోతం వెలుగు చూసింది.

సింగరేణి జైపూర్ విద్యుత్ ప్లాంట్‌లో విద్యుత్ తయారీకి బొగ్గును వాడిన తరువాత బొగ్గు కొంత బూడిద రూపంలో కొంత బఠానీ సైజులో మిగిలిన బయటకు వస్తుంది. ఈ బొగ్గును కూడా సింగరేణి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అమ్ముతుంది. ఈ బొగ్గు రూ.600లకు టన్ను చొప్పున గోదావరిఖనికి చెందిన ఒక కాంట్రాక్టర్ టెండర్ తీసుకుని అమ్ముతున్నాడు. రూ.600లకు టన్ను చొప్పున దొరికే ఈ కోల్ బఠానిని కాంట్రాక్టర్ ఎన్టీపీసీకి బొగ్గు రవాణా చేసే బొగ్గులో కలిపి కర్ణాటకకు సరఫరా చేస్తున్నాడు. సింగరేణి నుంచి కొనుగోలు చేసే బొగ్గు ధర టన్నుకు రూ.3వేలు ఉంటుంది. కానీ రూ.600లకే దొరికే ఈ కోల్ బఠానిని అందులో కలిపి పంపిస్తున్నాడు. అంటే టన్నుకు రూ.2400 అక్రమంగా సంపాదించేందుకు కోల్ ట్రాన్స్‌పోర్టర్ తెరలేపాడు. ఇప్పటికి సరఫరా అయిన 2లక్షల టన్నులో సుమారు 40వేల టన్నులు నాసిరకం బొగ్గును కలిపి రవాణా చేసినట్లు తెలుస్తున్నది. బొగ్గు కల్తీ చేసి ఎన్టీపీసీకి పంపించడమే కాకుండా ఎన్టీపీసీ కోసం సింగరేణి నుంచి తెచ్చిన మేలు రకం బొగ్గును రాఘవాపూర్ నుంచే లారీల ద్వారా ప్రైవేట్‌గా అమ్ముకొని కూడా కాంట్రాక్టర్ సొమ్ము చేసుకునట్లు తెలుస్తున్నది. ఇదే రాఘవాపూర్ రైల్వే సైడింగ్ సమీపంలో ఒక ప్రైవేట్ బొగ్గు మాఫియా వేల టన్నుల నకిలీ బొగ్గును, బొగ్గు డస్టును, బొగ్గు బఠానీని కుప్పలుగా పోసి అమ్ముతూ ఉంటుంది. ఈ మాఫియా నుంచి కూడా సదరు కోల్ ట్రాన్స్‌పోర్టర్ వేల టన్నుల బొగ్గును కొనుగోలు చేసినట్టు తెలిసింది.

● కోల్ వ్యాగన్ల క్లీనింగ్ కోసం టెండర్లు

రామగుండం రైల్వే స్టేషన్‌లో కోల్ వ్యాగన్ల క్లీనింగ్ కోసం టెండర్లు పిలుస్తారు. గతంలో రూ.కోటికి ఉన్న టెండర్ ఇప్పుడు రూ.2 కోట్లకు పెంచి ఒక కాంట్రాక్టర్ తీసుకున్నాడు. రైల్వే వ్యాగన్లు శుభ్రం చేస్తున్నప్పుడు టన్నుల కొద్దీ బొగ్గు మిగులుతుంది. ఆ బొగ్గును పోగుచేసి అమ్ముకుంటున్న కాంట్రాక్టర్ కూడా ఈ బొగ్గు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు వేల టన్నుల బొగ్గును సరఫరా చేసినట్టు సమాచారం. వ్యాగన్లను క్లీన్ చేసే కాంట్రాక్టు తీసు కున్న కాంట్రాక్టర్ కూడా రైల్వే అధికారులు, సిబ్బం దిని మేనేజ్ చేసుకుని బొగ్గు సరఫరా ట్రైన్లను కొంత సేపు నిలుపుకుని టన్నుల కొద్ది బొగ్గును క్లీనింగ్ డస్ట్‌లో కలుపు కుని అమ్ముకుంటున్నట్టు పరిశీలనలో తేలినట్టు సమాచారం.

● కాంట్రాక్టర్‌పై చర్యలకు సిద్ధం

సింగరేణి ప్రాంతంలోని రాఘవాపూర్, రెబ్బెన, రేచిని, మంద మర్రి, బెల్లంపల్లి రైల్వే సైడింగ్‌ల్లో ఈ అక్రమ బొగ్గు దందా యథేచ్ఛగా కొనసాగుతున్నది. బొగ్గు రవాణాలో జరిగిన కల్తీపై ఎన్టీపీసీ యాజమాన్యం కాంట్రాక్టర్‌పై చర్యల కు సిద్ధమైంది. రాఘవాపూర్ రైల్వే సైడింగ్ నుంచి వచ్చిన బొగ్గులో కల్తీ జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని ఎన్టీపీసీ అధికారవర్గాలు తెలియ జేశాయి. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఇక్కడి నుంచి సరఫరా అయ్యే బొగ్గు నిలిపివేయడంతో కుడిగి ఎన్టీపీసీ ప్రాజెక్టుకు అంతర్జాతీయ మార్కెట్ నుంచి బొగ్గు కొనుగోలు చేస్తున్నట్టు ఎన్టీపీసీ వర్గాలు తెలిపాయి. సింగరేణి యాజమాన్యం కూడా తమ మార్కెట్‌ను కాపాడుకునేందుకు బొగ్గు కల్తీపై దృష్టి సారించాల్సి ఉంది. సింగరేణి ప్రాంతంలోని రైల్వే సైడింగ్‌ల వద్ద కూడా సంస్థ ఎస్అండ్‌పీసీ, విజిలెన్స్ విభాగాలు బొగ్గు నాణ్యతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.





హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్ పోటీలో ముగ్గులు వేస్తున్న మహిళలు



పోటీలో పాల్గొన్న మహిళలతో సినీనటి వైష్ణవి చైతన్య

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ రాష్ట్ర స్థాయి ముత్యాల ముగ్గుల పోటీ ఫైనల్స్



ముగ్గు వేస్తున్న సినీ నటి వైష్ణవి చైతన్య

"ముత్యాల ముగ్గులు నేలమ్మను పలకరించాయి. చుక్కలతో వేసిన రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలు.. చెరుకుగడలు.. పిండి వంటల అలంకరణలతో సంక్రాంతి శోభను ముందే తెచ్చాయి. ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫైనల్స్ పోటీలు హైదరాబాద్‌లోని సనత్‌నగర్ జీహెచ్‌ఎంసీ మున్సిపల్ గ్రౌండ్‌లో ఉల్లాసంగా.. ఉత్సాహంగా శుక్రవారం జరిగాయి. విజేతలకు ముఖ్య అతిథులు సినీనటి వైష్ణవీచైతన్య, సినీనటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్ బహుమతులను అందజేశారు."



పోటీలో రంగవల్లులు వేస్తున్న మహిళలు



ముగ్గు వేస్తున్న మహిళ



బహుమతుల ప్రదానోత్సవంలో మాట్లాడుతున్న సినీ నటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్, చిత్రంలో న్యాయ నిర్ణేతలు పి. రజని, డాక్టర్ పి. శ్రీలక్ష్మి, నటి వైష్ణవి చైతన్య, సంతూర్ హైదరాబాద్ ఏరియా మేనేజర్ సంజీవ్ మోదీ, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ ఇన్‌చార్జి కృష్ణప్రసాద్

ఎన్‌సీఆర్‌సీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్మాసు ప్రభాకర్



నియామక పత్రాన్ని అందుకుంటున్న ప్రభాకర్

మంథని, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంథనికి చెందిన నల్మాసు ప్రభాకర్ ఎన్నిక హైదరాబాద్‌లోని కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్‌రావు నుంచి నియామకపు పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య వర్గాల వద్ద వినియోగదారులు నష్టపోకుండా చూస్తామన్నారు. తమ సంస్థ ద్వారా అధికారుల దృష్టికి వినియోగదారుల సమస్యలు తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. వారికి న్యాయం జరిగేలా పోరాడుతామన్నారు.

మారం తిరుపతికి డాక్టరేట్


పెద్దపల్లి కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని జూలపల్లి మండలానికి చెందిన మారం తిరుపతి యాదవ్‌కు అమెరికా దేశానికి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. రాష్ట్రంలో గొర్రెల కాపరుల స్థితిగతులు, ఆర్థిక



ఎదుగుదల, మాంస ఉత్పత్తిలో నూతన పద్ధతులపై 12 ఏళ్లుగా పరిశోధన , అధ్యయనం చేస్తున్న క్రమంలో డాక్టరేట్‌ను శుక్రవారం అందజేశారు. తమిళనాడు రాష్ట్ర రాజధాని మద్రాస్ నగరంలో రాజ అన్నమలై మంద్రంలో యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పి మాన్యువల్, వైస్‌చాన్స్‌లర్ రిటైర్డ్ తమిళనాడు హైకోర్టు జడ్జి డాక్టర్ కె. వెంకటేష్‌ల చేతుల మీదుగా తిరుపతికి అందించారు.

రేపు అక్షర యోధుడు అలిశెట్టి జయంతి, వర్ధంతి

కరీంనగర్ కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాకు చెందిన అభ్యుదయ, యువ కవి అలిశెట్టి ప్రభాకర్. పేదరికంలో పుట్టి, పేదల తరపున కవిత్వాన్ని రాసిన ప్రజాకవి. ప్రశ్నించే తత్వం ఎజెండాగా పలు సామాజిక అంశాలపై స్పందిస్తూ అద్భుత, ఆలోచనా పూరిత కవిత్వాన్ని పండించి ఆలోచింపజేశారు. జగిత్యాలలో జనవరి 12, 1956లో జన్మించిన ఆయన క్షయ వ్యాధితో బాధపడుతూ 1993 జనవరి 12న మృతి చెందారు. జయంతి, వర్ధంతి ఒకే రోజు కావడం యాదృచ్ఛికం. తొలుత ఆర్టిస్ట్‌గా కళా ప్రస్థానం ప్రారంభించి, అనంతరం కవిత్వ రంగంలో ప్రవేశించారు. జగిత్యాల, కరీంనగర్ లలో స్టూడియో నడుపుతూ కారణాంతర పరిస్థితుల వల్ల తన



మకాంను హైదరాబాద్‌కు మార్చి చిత్రలేఖ స్టూడియో ప్రారంభించి కవిగా ఎదిగి పోయా రు. సంపాదన కోసం చూడకుండా, ఓ దశలో ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయ కుండా నిస్వార్థంగా చివరి శ్వాస వరకు అక్షర ప్రయాణం కొనసాగించారు. 1978లో ఎర్ర పావురాలు, 1979లో మంటల జెండాలు, 1981లో చురకలు, 1985లో రక్త లేఖ, 1989లో ఎన్నికల ఎండమావి, 1990లో సంక్షోభగీతం, 1992లో సిటీలైఫ్ కవితా సంకలనాలను వెలువరించారు.

- రేపు డాక్టర్ బెల్లి యాదయ్యకు అలిశెట్టి రాష్ట్రస్థాయి పురస్కారం

గత కొన్నేళ్లుగా తెలంగాణరచయితల వేదిక ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణరావు శాశ్వత పురస్కార ప్రదాతగా అందించే అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారాన్ని 2025 సంవత్సరానికి ఆదివారం ఉదయం 10 గంటలకు ఫిలింభవన్‌లో నల్లగొండ జిల్లా కవి డాక్టర్ బెల్లి యాదయ్యకు అందజేయనున్నారు.

ఓసీపీ బ్లాస్టింగ్‌లపై విఠల్‌నగర్‌వాసుల ఆగ్రహం



ఓసీపీ-5కి వెళుతున్న కాలనీవాసులు, కార్పొరేటర్

కోల్‌సిటీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఓసీపీ-5లో మోతాదుకు మించి బ్లాస్టింగ్‌లు చేయడం వల్ల తమ ఇండ్లకు పగుళ్లు వస్తున్నాయని, దుమ్ముతో వ్యాధులు వస్తున్నాయంటూ కార్పొరేటర్ బొడ్డు రజిత ఆధ్వర్యంలో కాలనీవాసులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఓసీపీ-5 సైట్ ఆఫీస్‌కు వెళ్లేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. పీవో రావాలంటూ స్థానికులు బైఠాయించారు. ప్రాజెక్టు అధికారి స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా మోతాదుకు మించిన బ్లాస్టింగ్‌లు తగ్గించాలని, బొగ్గు ఓవర్ లోడ్‌తో వెళ్లడం వల్ల దుమ్ముధూళి వస్తుందని, గ్రీన్ క్లాత్ కట్టించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని పీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రవీందర్, బొబ్బిలి సతీష్, తోడేటి శంకర్‌గౌడ్, బాబు, శ్రావణ్, పవన్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ధర్నా

మంథని, జనవరి 10(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్సడ్ వేతనం ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.50లక్షలు, పీఎఫ్, ఈఎస్‌ఐ సదుపాయం కల్పించాలని, వీటిపై మంత్రి శ్రీధర్‌బాబు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు బూడిద గణేష్, అమృత, విజయ, స్వప్న, సునీత, కళ్యాణి, మల్లేశ్వరి, రమలు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

సాకులు చెప్పి తప్పించుకుంటే చర్యలు తప్పవు

- రైల్వే సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

కరీంనగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): రైల్వేలైన్, ఆర్‌ఓబీల నిర్మాణంలో సాకులు చెప్పి తప్పించు కుంటూ జాప్యం చేస్తే చర్యలు తప్పవని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో రైల్వే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఓబిల నిర్మాణంతో జాప్యంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణం మార్చిలోపు పూర్తి చేయకుంటే చర్యలు తప్పవన్నారు. తీగలగుట్టపల్లి ఆర్‌ఓబీ అడ్డంకులన్ని వెంటనే పరిష్కరించాలన్నారు. ఇకపై ప్రతి నెలా రైల్వే ప్రాజెక్టులపై సమీక్షిస్తామని, జాప్యం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. నిర్ణీత గడువులోగా ఆయా ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జమ్మికుంట ఉప్పల్ ఆర్‌ఓబీ నిర్మాణ పనుల్లో ఏళ్ల తరబడి జాప్యం చేస్తున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తీగల గుట్టపల్లి ఆర్‌ఓబీ పనుల జాప్యంపై ఫిర్యాదులు వస్తునే ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భూసేకరణ, ఎలక్ట్రికల్, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు మంజూరు కావడం లేదని అధికారులు బదులివ్వడంతో ఇవన్నీ ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయా వెంటనే పరిష్కరించాలన్నారు. తీగలగుట్టపల్లి ఆర్‌ఓబీ నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కరీంనగర్ రైల్వేస్టేషన్ పనులు 80 శాతం పూర్తయినట్లు తెలుసుకుని అభినందిం చారు. కరీంనగర్- హసన్‌పర్తి రైల్వేపై ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ఆరా తీశారు. గ్రానైట్ రవాణా అంతా ప్రస్తుతం పెద్దపల్లి మీదుగా పోర్టుకు వెళ్తాయని, కరీంనగర్ హసన్‌పర్తి రైల్వేలైన్ నిర్మాణం పూర్తయితే దూర భారం తగ్గుతుందన్నారు. కరీంనగర్ నుంచి రైస్ ఎగుమతి కూడా లైన్ ద్వారా తీసుకెళ్ల వచ్చన్నారు. తిరుపతి వెళ్లే లైన్‌ను కరీంనగర్ హసన్‌పర్తి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు సమయం ఆదా అవుతుందన్నారు. త్వరలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వేలైన్ నిర్మాణంపై ప్రకటన చేస్తారన్నారు.

అయ్యప్ప భక్తులకు నాందేడ్ నుంచి ప్రత్యేక రైలు

కరీంనగర్ రూరల్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దీక్ష ముగించుకుని శబరిమలై వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైలును నడుపుతోంది. శుక్రవారం నాందేడ్ నుంచి కరీంనగర్ మీదుగా కొల్లం వరకు ప్రత్యేక రైలు రాగా కరీంనగర్ రైల్వేస్టేషన్‌లో అయ్యప్ప మాలదారులు భారి సంఖ్యలో ప్రయాణించారు. ఈ రైలు నాందేడ్‌లో శుక్రవారం ఉదయం 5.30 నిమిషాలకు బయలు దేరగా, 12గంటలకు కరీంనగర్‌కు చేరుకుంది. రైలు కొల్లంకు శనివారం రాత్రి 7గంటలకు చేరుకుటుందని రైల్వే అధికారులు తెలిపారు. తిరిగి మళ్లీ కొల్లం నుంచి సోమవారం ఉదయం 2.30 గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం 8.40నిమిషాలకు కరీంనగర్‌కు చేరుకుంటుంది. నాందేడ్‌కు మధ్యాహ్నం 3.30 నిమిషాలకు చేరుకుం టుందని తెలిపారు. అయ్యప్ప మాలదారుల కోసం ఈనెల 5న, 10వ తేదీన రెండుసార్లు ప్రత్యేక రైలును నడిపించింది.



కరీంనగర్‌లో నాందేడ్ నుంచి వచ్చిన ప్రత్యేక రైలు

భర్తపై అదనపు కట్నం కేసు

చందుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : అదనపు కట్నం కోసం భార్యను వేధించిన సంఘటనలో భర్తపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై అంజయ్య శుక్రవారం తెలిపారు. మండలంలోని నర్సింగాపూర్‌కు చెందిన మెరుపుల మధులత అలియాస్ నిఖిత వివాహం మర్రిగడ్డకు చెందిన మెరు పుల వెంకటేష్ తో 2011లో జరిగింది. వివాహ సమయంలో రూ.2లక్షలు, రెండు తులాల బంగారంతోపాటు ఇతర లాంఛ నాలు ఇచ్చా రు. రెండేళ్ల నుంచి అదనంగా మరో లక్ష రూపాయల కట్నం తీసుకురా వాలని వేధిం పులు మొదలుపెట్టాడు. ఈ నెల 8న ఇంట్లో నుండి వెళ్లగొట్టాడు. మధులత ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

దాడి కేసులో ఆరు నెలల జైలు శిక్ష

జగిత్యాల క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): భూమి విక్రయించిన డబ్బుల పంపిణీ విషయంలో భార్యపై భర్త దాడి చేసిన కేసులో ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ. 200 జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ మెజిస్ట్రేట్ శ్రీనిజ కోహిర్కార్ శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం జగిత్యాల రూరల్ మండలంలోని ధరూర్ గ్రామానికి చెందిన అలిశెట్టి గంగజల, అంజయ్యకు 15 ఏళ్ల క్రింతం వివాహం జరుగగా ముగ్గురు సంతానం ఉన్నారు. కొన్నిరోజుల తర్వాత గంగజల సోదరి గంగరాజును అంజయ్య రెండో వివాహం చేసుకున్నాడు. తమకు ఉన్న నాలుగు ఎకరాల భూమిని విక్రయించగా వచ్చిన డబ్బుల పంపిణీ విషయంలో తగాదాలు జరిగాయి. దీనిని మనసులో పెట్టుకున్న అలిశెట్టి అంజయ్య 2021లో తన మొదటి భార్య గంగజలను బూతులు తిడుతూ బండరాయితో దాడి చేశాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. అదనపు పీపీ రాజేష్ కేసు వాదించగా కోర్టు డ్యూటీ పోలీసులు సరైన సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో ముద్దాయికి జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు శుభాకాంక్షలు

జగిత్యాల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌ను శుక్రవారం జగిత్యాలకు సీనియర్ కాంగ్రెస్ నేత జగదీశ్వర్ కలిశారు. హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా రియాజ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


పోతారం ప్రభుత్వ పాఠశాలలో ..


పెగడపల్లిలో..

విద్యాసంస్థల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు గాలి పటాలను ఎగురవేశారు. సంప్రదాయ పిండి వంటలు తయారి చేసి పండగ విశిష్టతను వివరించారు.

- ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్


రాయికల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు


కోరుట్లలో వేషధారణతో చిన్నారులు


మల్యాలలో..


మెట్‌పల్లిలో..



కొడిమ్యాలలో..

ఆరోగ్యశ్రీ సేవలు బంద్

(5వ పేజీ తరువాయి)

నెట్‌వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ (తానా) పలు పర్యాయాలు ఆరోగ్యశ్రీ సీఈవో దృష్టికి సమస్యను తీసుకవెళ్లినప్పటికీ పరిష్కారం కావడం లేదని అసోసియేషన్ సభ్యులు అంటున్నారు. పెండింగ్ బకాయిల వల్ల ఆసుపత్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని సంబంధిత వర్గాలు అంటున్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించే పరిస్థితి లేదని తేల్చి చెబుతున్నారు.

జిల్లాలో రూ. 6 కోట్లకు పైగా బకాయిలు..

జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు సంబంధించిన పెండిం గ్ బకాయిలు రూ. 6 కోట్లకు పైగానే ఉన్నాయని అంటున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో సుమారు తొమ్మిది నెలల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయంటున్నారు. అదే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు హయాంలోనూ సుమారు ఏడాది కాలంగా బిల్లుల చెల్లింపులు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయని అంటున్నారు. జగిత్యాల జిల్లాలో సుమారు రూ. ఆరు కోట్ల వరకు ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిలున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ శుక్రవారం నుంచి సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా రాష్ట్రవ్యాప్తంగా గల ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు సుమారు రూ. 100 కోట్లు బిల్లులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఆసుపత్రికి సుమారు పది శాతం బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయని సంబంధిత అధికార వర్గాలు అంటున్నప్పటికీ, హైద్రాబాద్‌లో గల పెద్దపెద్ద కార్పోరేట్ ఆసుపత్రులకు మాత్రమే అధికశాతం బిల్లులు చెల్లింపులు జరిపారని, జగిత్యాల జిల్లాలోని ఆసుపత్రు లకు ఆరు, ఏడు శాతానికి మించి చెల్లింపులు జరగలేద న్న అభిప్రాయాలను సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడిమ్యాల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): కొడిమ్యాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిదిలో ఈ నెల 11న శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ మహేందర్ తెలిపారు. కొడిమ్యాల విద్యుత్ సబ్ స్టేషన్ మెన్టెనెన్స్ దృష్ట్యా సబ్ స్టేషన్ పరిదిలోని కొడిమ్యాల, రామకిష్టాపూర్, కొండాపూర్, చింతల్లపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

మల్యాల: మండలంలోని మల్యాల, ముత్యంపేట, రాజారం, నూకపల్లి, తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి, మానాల, మద్దుట్ల, గొర్రెగుండం, రామన్నపేట మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈలు దయానంద్, శ్రీనివాస్ తెలిపారు.

కోరుట్ల: పట్టణంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కోనరావుపేట, సంగెం, వల్లంపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్ల మరమ్మతుల దృష్ట్యా పెద్దాపూర్, సంగెం, నాగులపేట, రాంరావుపల్లిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ భూక్యా శ్రీనివాస్ తెలిపారు. పైడిమడుగు, జోగిన్‌పల్లి, సర్వరాజ్‌పల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

బీర్‌పూర్: బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి, మంగేళ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యహ్నం 1:00 వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా మోహన్ రెడ్డి



ఎంపీ అర్వింద్‌తో రాజపాల్‌రెడ్డి


మోహన్ రెడ్డి

పెగడపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడుగా నామాపూర్ గ్రామానికి చెందిన పల్లె మోహన్ రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి కెవిఎల్ఎన్ రెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా తన నియా మకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మెట్‌పల్లి రూరల్: నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ బీజేపీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మర్యదపూరకంగా కలిశారు. బీజేపీ మెట్‌పల్లి మండలాధ్యక్షుడు రెండోసారి ఎన్నికకాగా కొమ్ముల రాజుపాల్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో అర్వింద‌ర్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

పంట పొలాలకు నీరు అందించాలి: కొప్పుల


దమ్మన్నపేట వద్ద గోదావరిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి కొప్పుల

ధర్మపురి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వరి నాటు సమయంలో నీరు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే పొలాలకు నీరు అందించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండలంలోని దమ్మన్నపేటలోని గోదావరిని శుక్రవారం ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గోదావరి నదిలో నీరులేక ఎడారిలా కనిపిస్తోందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో రైతులు 50 వేలఎకరాల్లో పంటలు సాగుచేస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ ద్వారా గోదావరి నదిలోకి నీరు వదలాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ధర్మపురి రైతుల కష్టాలను తీర్చాలని ఆయన కోరారు. ఆయన వెంట జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, సొల్ల భీమన్న, రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరం

ధర్మపురి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గడిచిన 10 సంవత్సరాల్లో రైతులను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకులు రైతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ధర్మపురి మండలశాఖ అధ్యక్షుడు దినేష్ విమర్శించారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ మిల్లర్లతో కుమ్మక్కై వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనుగోలు చేసి దోచుకున్నది బీఆర్ఎస్ హయాంలోని పాలకులేనని ఆరోపించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షుడు రాజేష్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ నర్సింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ అఫీషియల్‌గా అశోక్

జగిత్యాల అగ్రికల్చర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ టెక్నికల్ అఫీషియల్‌గా జెట్టిపెల్లి అశోక్ ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మీరామ్‌నాయక్ తెలిపారు. ఈ నెల 10నుంచి 14వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే జాతీయస్థాయి అండర్ 17 బాలబాలికల హ్యాండ్‌బాల్ పోటీలకు జగిత్యాలలోని వర్షకొండ ఉన్నతపాఠశాలలో పనిచేస్తున్న అశోక్ ఎంపికయ్యారన్నారు. ఎన్నిక సందర్భంగా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ లక్ష్మీరాంనాయక్, జిల్లా పేటా అధ్యక్షుడు విశ్వప్రసాద్, కార్యదర్శి అశోక్ తో పాటు పీడీలు, పీఈటీలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

వైకుంఠధామానికి నీటి వసతి

కొడిమ్యాల, జనవరి10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెప్యాల గ్రామంలోని వైకుంఠధామానికి అధికారులు నీటి వసతులు కల్పించారు. వసతులు కరువైన వైకుంఠధామం శీర్షికన ఈ నెల 8న కథనం 'ఆంధ్రజ్యోతి' జగిత్యాల మినీలో ప్రచురితం కాగా సంబంధిత అధికారులు శుక్రవారం స్పందించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో ఇ. స్వరూప ఆదేశాలతో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామి వైకుంఠదామానికి సమీపంలోని గ్రామ పంచాయతీ తాగు నీటి బావి నుండి వైకుంఠదామంలోకి ప్రత్యేకంగా పైపులైన్ ఏర్పాటు చేయించి నీటి వసతిని కల్పించారు. వైకుంఠధామంలోని పిచ్చి మొక్కలను తొలిగింపచేశారు. నీటివసతి కలిపించడం పట్ల గ్రామస్తులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి


అరవింద్(ఫైల్)


బత్తుల సాయి(ఫైల్)


వంశీ(ఫైల్)

జగిత్యాలరూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లి వద్ద శుక్రవారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు యువకులు మృతిచెందారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన భూతగడ్డ అరవింద్ (22) బత్తుల సాయి (21) మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దెయ్యాలవంశీ(23) దుర్మరణం పాలయ్యారు.

● దుబాయ్ నుంచి వచ్చి వారం తిరగకముందే ...

మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దయ్యాల వంశీ సంవత్సరం క్రితం దుబాయ్ వెళ్లాడు. అక్కడ సరైన ఉపాధి లభించక వారం రోజుల క్రితమే స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. తన కుల వృత్తిఐన ఒగ్గు కథ చెప్పడానికి తక్కళ్లపల్లికి తన ద్విచక్రవాహనంపై కొండాపూర్ నుంచి బయల్దేరాడు. ఇదే సమయంలో జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన సాయి, అర్వింద్ తమ ద్విచక్రవాహనంపై జగిత్యాల రూరల్ మండలంలోని సోమన్‌పల్లిలో గల తమ బంధువుల ఇంటికి లడ్డూ ప్రసాదం ఇచ్చారు. తిరిగి సోమన్‌పల్లి నుంచి జగిత్యాల వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వంశీ ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని వేగంగా ఢీకొట్టారు. దీంతో వంశీ, అర్వింద్ అక్కడికక్కడే మృతి చెందగా, సాయి జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. దుబాయ్‌నుంచి వచ్చి వారం గడవకముందే వంశీని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించడంతో కొండాపూర్ లోని వంశీ కుటుంబంలో విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్, సీఐ కృష్ణారెడ్డి, ఎస్సై సధాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

లారీ కారు ఢీ-ముగ్గురికి గాయాలు

కొడిమ్యాల: కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై ఉన్న మండలంలోని దొంగలమర్రి పోలీస్ చెక్ పోస్ట్ సమీపంలో శుక్రవారం రాత్రి లారీ కారు ఢీకొన్న సంఘటనలో గాయాలపాలైన ముగ్గురిని ఆసుపత్రి కి తరలించినట్లు ఎస్సై ఎస్ సందీప్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. వెంకటయ్యపల్లి గ్రామానికి చెందిన ఉప్పుగండ్ల గిరిధర్‌రెడ్డి, అతని భార్య శృతి, నాలుగేళ్ల కుమార్తె రితన్యారెడ్డి కారులో జగిత్యాల వైపు వెళ్త న్నారు. అదే సమయంలో జగిత్యాల వైపు నుంచి కరీంనగర్ వైపు వెల్లుతున్న లారీ కారును ఢీకొన్న సంఘటనలో గాయాలాపాలైన ముగ్గురిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో జగి త్యాల ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రైవేట్ పాఠశాల బస్సు, ద్విచక్రవాహనం ఢీ..

ఎండపల్లి మండల కేంద్రంలోని జగిత్యాల రోడ్డులో ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. పాఠశాల బస్సు జగిత్యాల నుంచి రాజారాంపల్లి వైపునకు వస్తున్నది. జగిత్యాల రోడ్డులోని ఓ వైన్స్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ధర్మారం గ్రామానికి చెందిన పెద్ది రవి, కిషన్‌రావ్‌పేట గ్రామానికి చెందిన మరో యువకుడికి తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని యువకులను ఆసుపత్రికి తరలించారు.

పేదలకు మెరుగైన వైద్యం కోసం బస్తీ దవాఖానాలు

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్


పనులు ప్రాంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్ జనవరి 10(ఆంధ్రజ్యోతి) నియోజకవర్గంలోని పేదలకు, మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందించడానికి బస్తీ దవఖానాలు ఏర్పాటు చేశామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని 10వ వార్డులో బస్తీ దవఖానా, 36వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో 24 బస్తీ దవఖానాలు మంజూరయ్యాయన్నారు. బస్తీ దవఖానాల ఏర్పాటుతో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలతోపాటు, టీకాలు అందుబాటులో ఉంటాయన్నారు. బస్తీ దవఖానాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు రోగం వచ్చిన తరువాత దవఖానాల చుట్టూ తిరిగేకన్నా అనారోగ్యం పాలుకాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జగిత్యాల నలువైపులా మార్కెట్‌లు, పార్కులు అభివృద్ధి చేశామన్నారు. గతంలో పట్టణంలోని వార్డుల్లో చేసిన పనుల కన్నా తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఐదు రేట్ల నిధులు అభివృద్ధికి మంజూరు చేయించానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, జిల్లా వైద్యాధికారి ప్రమోద్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ భారతీ, మాజీ ఎంపీటీసీ రాజయ్య, నాయ కులు రాజయ్య, రాజ్‌కుమార్, సుధాకర్, పవన్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


పెగడపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే నిరుద్యోగులకు అండగా ఉంటూ ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో బాగంగా పట్టభద్రులు, మద్దతుదారులతో కలిసి నరేందర్‌రెడ్డి పెగడపల్లి మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు ఆయన మండల కేంద్రంలోని స్వయంభూ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీకై నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆలయంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, వీఎన్ఆర్ టీం సభ్యులు రవీందర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రుషికేష్, అరుణ ఉన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా న్యాయ సాధికారత సంస్థ చైర్మన్ ప్రసాద్

జగిత్యాల అర్బన్, (ఆంధ్రజ్యోతి) మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సాధికారత సంస్థ చైర్మన్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీకి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ మహిళలు మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. అలా ఉన్నప్పుడే అన్ని సమస్యలను ఎదురీది నిలవగలరన్నారు. ప్రధానంగా కుటుంబ పేరు ప్రఖ్యాతులు పెంచాలంటే మహిళలకే సాధ్యపడుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి బొనగిరి నరేష్, సీడీపీవోలు కలెక్టర్ కార్యాలయ మహిళ ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తల్లి ప్రేమను చాటుకున్న శునకం



రాయికల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలోని హరిదాసు కిరాణ సమీపంలో రోడ్డుపై ఒక కుక్క పిల్లను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందింది. తల్లి కుక్క తన మృత పిల్ల పక్కన దీనంగా కూర్చుని ఉండటం, ఎవరినీ తన దగ్గరికి రానివ్వకుండా అక్కడే ఉంది.

ఒకరి అదృశ్యం

కొడిమ్యాల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొల్లోనిచెరువు గ్రామానికి చెందిన చెల్ల నర్సయ్య అనే గురువారం నుంచి అదృశ్యమయ్యాడని కుటుంబ సభ్యులు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఎస్. సందీప్ తెలిపారు. ఈమేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అతని ఆచూకి తెలిసిన వారు కొడిమ్యాల ఎస్సై 8712656832, మల్యాల సీఐ 8712656818 నెంబర్లకు తెలుపాలని కోరారు.

● సంక్షిప్తం..

●గొల్లపల్లి: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు గడించవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.

●మెట్‌పల్లి రూరల్: కోనరావుపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 13మందిని పట్టుకున్నట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పేకాట ఆడుతున్న సమాచారం మేరకు సీఐ ఆదేశాల మేరకు ఎస్సై కిరణ్ కుమార్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. 65వేల నగదు, 9 సెల్‌ఫోన్లు, 11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

● జగిత్యాల అగ్రికల్చర్: భారతదేశానికి భవిష్యత్తు యువతేనని, వారు డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు బానిసకావద్దని ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ సాయి మధుకర్ అన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు.

అలిశెట్టి సాహితీ సేవలు చిరస్మరణీయం



అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

జగిత్యాల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కవితా రచనా మార్గాన్ని కొత్త పంతాలోకి మళ్లించిన అలిశెట్టి ప్రభాకర్ సాహితీ సేవలు చిరస్మరణీయమని అని జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం అధిపతి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి సుజాత ఆధ్వర్యంలో అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి, స్వామి వివేకానంద జయంత్సుత్సవాలను వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడారు. సున్నితత్వ విధానంతో అలిశెట్టి రచనలు చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు కట్టా వేణు, కళాశాల తెలుగు విభాగం అధిపతి డాక్టర్ ప్రమోద్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుజాత, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలి

జగిత్యాల అగ్రికల్చర్/మల్యాల/కొడిమ్యాల జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి తన భవిష్యత్ లక్ష్యాన్ని నిర్ణ యించుకొని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని ఇంటర్ బోర్డు అకాడమిక్ జాయింట్ సెక్రెటరీ వసుంధరాదేవి సూచించారు. జిల్లాలోని జగిత్యాల పట్టణ బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు, మల్యాల, కొడిమ్యాల మండలాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చిలో జరగనున్న పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికతో సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ దాసరి నాగభూషణం, ఆలియా మక్సూద్, మోతె శివరామకృష్ణ, కొంక వేణు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వసుంధరాదేవి

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు


ముగ్గులను పరిశీలిస్తున్న శ్రావణి

జగిత్యాల అగ్రికల్చర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్థానిక 8వార్డు గోత్రాల కాలనీలో సంక్రాంతి పండగ సందర్భంగా వార్డు బీజేపీ నాయకురాలు మామిడాల కవిత ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి హాజరై ముగ్గులను పరిశీలించారు. అనంతరం విజేతలను ఆమె బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోసేవ ప్రముఖ్ బీరెల్లి సంతోష్‌స్వప్న, వీరబత్తిని కవోష్ణ, సత్యం, భానుప్రియ, పుష్పారెడ్డి, దూర్శెట్టి మమత, సింగం పద్మ, కడార్ల లావణ్య, గోత్రాల సంఘ అధ్యక్షుడు పల్లెపాటి రాజేష్, వావిలాల రమేష్, మల్లేష్, వార్డు మహిళలు పాల్గొన్నారు.